ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

ప్రాంతీయ వార్తలు

తేది: 18.05.2025 సమయం: 18.10 గంటలు

ముఖ్యాంశాలు

1. హైదరాబాద్ లో గుల్జార్ హౌస్ వద్ద జరిగిన అగ్ని ప్రమాదంలో మృతి చెందిన 17 మంది కుటుంబాలకు తెలంగాణ ప్రభుత్వం 5లక్షల రూపాయల చొప్పున ఎక్స్ గ్రేషియా ప్రకటించింది.
2. ఒకే దేశం ఒకే ఎన్నిక ఆవశ్యకత పై ప్రజల్లో అవగాహన కల్పించాల్సిన అవసరం ఎంతైన ఉందని కేంద్ర మంత్రులు శివరాజ్ సింగ్ చౌహాన్, కిషన్ రెడ్డి అన్నారు.
3. గిరిజన రైతుల పోడు భూములను సస్యశ్యామలం చేసేందుకు ఉద్దేశించిన ఇందిరా సౌర జల వికాసం పథకాన్ని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి రేపు నాగర్ కర్నూల్ జిల్లాలో ప్రారంభిస్తారు.
4. రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల ప్రవేశాల కోసం జూన్ 6 నుంచి 19వ తేదీ వరకు ఆచార్య జయశంకర్ బడిబాట నిర్వహించాలని విద్యాశాఖ నిర్ణయించింది.

-------------------

**FIRE-NEW**

గుల్జార్ హౌస్ అగ్నిప్రమాద ఘటనలో మృతి చెందిన 17 మంది మృతుల కుటుంబాలకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం 5 లక్షల రూపాయల ఎక్స్ గ్రేషియా

ప్రకటించింది. ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ఉస్మానియా జనరల్ ఆసుపత్రిలోని  మార్చురి వద్ద ఉంచిన మృతదేహాలను సందర్శించిన తర్వాత ఈ ప్రకటన చేశారు. హైదరాబాద్ లోని చార్మినార్ ప్రాంతంలోని గుల్జార్ హౌస్ వద్ద ఒక జీ+2 భవనంలో ఈ ఉదయం మంటలు చెలరేగిన కారణంగా 8 మంది పిల్లలు, ఆరుగురు మహిళలతో సహా 17 మంది మరణించారు. ఉప ముఖ్యమంత్రి ఆసుపత్రి వద్ద మీడియాతో మాట్లాడుతూ... చనిపోయిన కుటుంబాలకు అన్ని విధాల సహాయం అందిస్తామని హామీ ఇచ్చారు.

**------------ BYTE BHATTI ---------------**

షాట్ సర్క్యూట్ కారణంగా అగ్ని ప్రమాదం సంభవించి ఉంటుందని ప్రాథమిక నివేదికలు సూచిస్తున్నాయని డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ డాక్టర్ జితేందర్ అన్నారు. కాగా కేంద్ర బొగ్గు,గనుల శాఖ మంత్రి జి. కిషన్ రెడ్డి సంఘటన స్థలాన్ని సందర్శించి బాధిత కుటుంబాలను అన్ని విధాల ఆదుకుంటామని హామీ ఇచ్చారు. బాధిత కుటుంబాలకు అన్ని రకాల సహాయాన్ని అందించడానికి చర్యలు తీసుకోవలసిందిగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులకు సూచించారు. హైదరాబాద్ లో జరిగిన అగ్ని ప్రమాదంలో పలువురు మృతి చెందడం పట్ల ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ తీవ్ర ద్రిగ్భాంతి వ్యక్తం చేశారు. తమ ప్రియమైన వారిని కోల్పోయిన వారికి ప్రధాన మంత్రి సామాజిక మాధ్యమ పోస్టులో సంతాపం వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు 2 లక్షల రూపాయల చొప్పున, గాయపడిన వారికి 50 వేల రూపాయల చొప్పున ఎక్స్ గ్రేషియాను ప్రధానమంత్రి ప్రకటించారు.

**MSL**

------------------

**FIRE-GOVERNOR**

కాగా రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ హైదరాబాద్ లోని గుల్జార్ హౌస్ వద్ద జరిగిన అగ్నిప్రమాద దుర్ఘటన పట్ల తీవ్ర ద్రిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు. ఈ ఘటనలో మృతి చెందిన మృతుల కుటుంబాలకు ఆయన తన సంతాపాన్ని వ్యక్తం చేశారు. గాయపడివారు త్వరంగా కోలుకోవాలని ఆకాంక్షించారు. గాయపడిన వారికి అన్ని రకాల వైద్య సదుపాయాన్ని అందించవలసిందిగా గవర్నర్ అధికారులకు సూచించారు.

**MSL**

------------------------

**ONE NATION-ONE ELECTION**

ఒకే దేశం ఒకే ఎన్నిక ( వన్ నేషన్ వన్ ఎలక్షన్ ) ఆవశ్యకతపై ప్రజల్లో అవగాహన కల్పించాల్సిన అవసరం ఎంతైన ఉందని కేంద్ర వ్యవసాయ, రైతు సంక్షేమ శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్, కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డి అభిప్రాయపడ్డారు. ఈ రోజు ఇదే అంశంపై హైదరాబాద్ లో జరిగిన సదస్సులో వక్తలు భావితరాల భవిష్యత్ కోసం ఎన్నికల సంస్కరణలు చేపట్టాల్సిన అవసరం గురించి వివరించారు. ఒకే దేశం ఒకే ఎన్నికపై ప్రజలను మేధావులు చైతన్యపరచాలని వక్తలు కోరారు. ఇదే సదస్సులో వర్చువల్ గాప్రసంగించిన కేంద్ర మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ రాజకీయ సుస్థిరతకు, అభివృద్ధికి వన్ నేషన్ వన్ ఎలక్షన్ తప్పనిసరి అని అన్నారు. ఇందు కోసం రాజ్యాంగ సవరణ జరగాలని పలు రంగాలకు చెందిన మేధావులు ఇందు కోసం కృషి చేయాలని ఆయన అభిప్రాయపడ్డారు. ప్రజల్లో ఒకే దేశం ఒకే ఎన్నిక పట్ల మేధావులు అవగాహన

కల్పించాలని కేంద్ర మంత్రి బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డి పిలుపునిచ్చారు. దేశంలో ఎక్కడో అక్కడ పలు సమయాల్లో ఎన్నికలు జరుగుతూ ఉండడం కారణంగా రాజకీయ నేతలు, అధికారులు, అన్నిరకాల వ్యవస్థలు ఎన్నికల సన్నాహాల్లో తలమునకలు అవుతున్న కారణంగా అభివృద్ధి ఆలస్యం అవుతుందని కిషన్ రెడ్డి పేర్కొన్నారు.

**-------- BYYE KISHAN REDDY --------**

కాగా ఈ కార్యక్రమంలో బీజేపీ జాతీయ కార్యదర్శి సునీల్ బన్సాల్, ప్రజా ప్రతినిధులు, పలు రంగాలకు చెందిన ప్రముఖులు పాల్గొన్నారు.

**MSL**

--------------------

**SCHEME-JUPALLY**

గిరిజన రైతుల పోడు భూములను సస్యశ్యామలం చేసేందుకు ఉద్దేశించిన ఇందిరా సౌర జల వికాసం పథకాన్ని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి రేపు నాగర్ కర్నూల్ జిల్లాలో ప్రారంభిస్తారు. ఈ పథకాన్ని అమలు చేయడానికి నాగర్‌కర్నూల్ జిల్లా అమ్రాబాద్ మండలం మాచారంలోని చెంచుల పోడు భూములను పైలట్ ప్రాజెక్ట్ గా ఎంపిక చేశారు. నల్లమలలో ఉన్న మాచారం నుంచి ముఖ్యమంత్రి ఈ పథకాన్ని లాంఛనంగా ప్రారంభిస్తారు. ఈ సందర్భంగా మంత్రి జూపల్లి కృష్ణారావు,ముఖ్యమంత్రి బహిరంగ సభ ఏర్పాట్లపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి అక్కడ ఏర్పాటు చేసిన ఫోటో ప్రదర్శన తిలకించి ఇందిరా సోలార్ గిరి నీటి అభివృద్ధి పథకం కింద ఎంపికైన లబ్దిదారులైన రైతులతో ముచ్చటిస్తారని మంత్రి తెలిపారు. అడవులపై ఆదారపడిన గిరిజన రైతులకు మద్ధతుగా ప్రభుత్వం ఎకరానికి 6 లక్షల రూపాయల చొప్పున ఖర్చు చేయడంతో పాటు వారికి పోడు

భూములకు సంబంధించి భూ యాజమాన్య పత్రాలు జారీ చేయడం, బోరు బావులు తవ్వించడం, పలురకాల తోటలు పెంచడానికి సౌర శక్తిని ఉపయోగించి సాగు నీటి వసతులు కల్పించడానికి సాయం చేయడం జరుగుతుందని మంత్రితెలిపారు. ఈ  పథకం కోసం ప్రభుత్వం 12 వేల 600 కోట్ల రూపాయలు కేటాయించిందని దీని ద్వారా 2 లక్షల గిరిజన రైతులకు లబ్ది చేకూరుతుందని తెలిపారు.

**-------- BYTE JUPALLY ------------**

**PTC/NGKL**

-----------------------------

**BADI BATA**

రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల ప్రవేశాల కోసం జూన్ 6 నుంచి 19వ తేదీ వరకు ఆచార్య జయశంకర్ బడిబాట నిర్వహించాలని విద్యాశాఖ నిర్ణయించింది. ఈ నెల 31 నాటికి పాఠశాలల మరమ్మతులు పూర్తి చేయాలని, జూన్ 6న స్థానిక ప్రజాప్రతినిధులు, తల్లిదండ్రులను భాగస్వామ్యం చేస్తూ పెద్ద ఎత్తున గ్రామసభ నిర్వహించాలని, ఏడవ తేదీన ఉపాధ్యాయులు ప్రతి ఇంటిని సందర్శించి బడీడు పిల్ల గుర్తించాలని పాఠశాల విద్యాశాఖ డైరెక్టర్ నరసింహారెడ్డి సూచించారు. విద్యా సంవత్సరం పునఃప్రారంభం కానున్న జూన్ 12న పాఠశాలలను అలంకరించాలని, పండగ వాతావరణంలో తల్లిదండ్రులకు, గ్రామస్థులకు స్వాగతం పలకాలని పేర్కొన్నారు.

**DESK**

-------------------------

**MISS WORLD**

హైదరాబాద్ లో ప్రపంచ సుందరీ పోటీల్లో పాల్గొంటున్న మహిళలు ఈ రోజు పోలీస్ కమాండ్ కంట్రోల్ ను సందర్శించారు. రాష్ట్ర ఆధునిక భద్రతా వ్యవస్థను వారు ఆశక్తిగా పరిశీలించారు. ఈ సందర్బంగా వివిధ రకాల ఆయుధాలతో ఏర్పాటు చేసిన వారు తిలకించారు.

**DESK**

------------------------

**CHILD MARRIAGE**

హన్మకొండ జిల్లాలో వరంగల్ పోలీస్ కమిషనరేట్ అధికారులు ఒక బాల్య విహహన్ని అడ్డుకున్నారు. సుబేదారి పోలీస్ స్టేషన్ పరిధిలో శ్యామ్ పేటలోని ఒక ఫంక్షన్ హాల్ లో ఒక మైనర్ కు విహహం చేస్తున్నారన్న సమాచారం అందిన వెంటనే వరంగల్ పోలీస్ కమిషనర్ సుప్రీత్ సింగ్ ఆదేశాల మేరకు పిల్లలు, మానవ అక్రమ రవాణా వ్యతిరేక కేంద్రం అధికారులు ఘటన స్థలానికి చేరుకుని బాల్య వివాహాన్ని నిలుపదల చేశారు.

**PTC/WGL**

--------------------

**WEATHER**

తెలంగాణలో రానున్న ఐదు రోజుల్లో అక్కడక్కడ గంటకు 30 నుండి 40 కిలో మీటర్ల వేగంతో ఈదురుగాలులు, ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాలు కురుస్తాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం ఈ రోజు తెలిపింది. అదే సమయంలో రానున్న మూడు రోజుల్లో గరిష్ట ఉష్ణోగ్రతలు 3 నుంచి 4 డిగ్రీల సెల్సియస్ తక్కువగా నమోదవుతాయని తెలిపింది.

**DESK**

----------------------

**తిరంగా ర్యాలీ**

ఆపరేషన్ సింధూర్ విజయాన్ని పురస్కరించుకుని, సైనికులకు సంఘీభావంగా మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలో  తిరంగా ర్యాలీ నిర్వహించారు.జయహో ఆపరేషన్ సింధూర్.. భారత్ మాతాకీ జై అంటూ నినాదాలు చేశారు... ర్యాలీలో మహబూబ్ నగర్ పార్లమెంటు సభ్యురాలు డీకే అరుణ పాల్గొన్నారు..

**(STRINGER)**

----------------------

**CROPS**

యాదాద్రి భువనగిరి జిల్లాలో ఈ ఖరీఫ్ సీజన్ లో 4 లక్షల 50 వేల ఎకరాల్లో పంటలు పండించేందుకు అన్ని ఏర్పాట్లు చేశామని జిల్లా వ్యవసాయ అధికారి గోపాల్ తెలిపారు. ఇందు కోసం రైతులకు అవసరమైన ఎరువులు, విత్తనాలను అందుబాటులో ఉంచామని తెలిపారు. " రైతుల ఇంటి వద్దకే వ్యవసాయ శాస్త్రవేత్తలు" కార్యక్రమంలో భాగంగా వ్యవసాయ శాఖ అధికారులు, శాస్త్రవేత్తలు గ్రామాలు సందర్శించి రైతులను కలుసుకుని అధునాతన వ్యవసాయ పద్ధతుల గురించి అవగాహన కల్పిస్తున్నారు.

**PTC/YDBG**

--------------------------

**ఎండ్**

ఆకాశవాణి ప్రాంతీయ వార్తలు సమాప్తం. తిరిగి సాయంత్రం 7 గంటల 5 నిమిషాలకు జాతీయ వార్తలు వింటారు.

--------------------------------

**ALL INDIA RADIO: HYDERABAD**
**REGIONAL NEWS BULLETIN 18 MAY, 2025**

**JNR: MGL** **PAGE NO: 01**

**PM- EX-GRATIA**:

Prime Minister Narendra Modi has expressed grief over the loss of lives due to a fire tragedy in Hyderabad, Telangana. In a social media post, the Prime Minister has said that an ex-gratia of two lakh rupees from Prime Minister's National Relief Fund would be given to the next of kin of each deceased while injured would be given 50 thousand rupees. He also wished the injured recover soon. (NSD)-5

-

**SCHEME- JUPALLI:**

Chief Minister Revanth Reddy will officially launch the Indira Solar Water Development Scheme tomorrow, aimed at transforming the podu lands of tribal farmers into fertile agricultural lands. As a pilot project, Chenchu tribal lands in Macharam village of Amrabad Mandal, located in Nagarkurnool district, have been selected for initial implementation. The Chief Minister will formally launch the scheme from Macharam, situated in the Nallamala forest region. On this occasion, Minister Jupally Krishna Rao today reviewed the arrangements for the Chief Minister's public meeting, the photo exhibition, and the Chief Minister's interactive session with the beneficiary farmers of the Indira Solar Giri Water Development Scheme. Speaking on the occasion, the minister said that the government is spending ₹6 lakhs per acre to support tribal farmers who depend on forests, by issuing title deeds for podu lands, drilling borewells, and providing irrigation facilities through solar power to help them grow orchards. He added that the government has allocated ₹12,600 crores for this scheme, which will benefit around 2 lakh tribal farmers.(PTC/NGKL) **BYTE- JUPALLI-15**

-

**WEATHER**:

Thunderstorms accompanied by lightning and gusty winds with speed ranging from 30-40 kmph is likely to occur at isolated places in Telangana during the next

five days, the Meteorological Centre said today. Maximum temperatures are likely to be below normal by 3-5 degrees Celsius in the state during the next 3 days.(DESK)—4---24



**AMIT SHAH**:

Union Home and Cooperation Minister Amit Shah announced plans for a new policy aimed at the economic revival of Primary Agriculture Credit Societies (PACS) that have been liquidated. Addressing the Cooperatives Conference organized by the Gujarat State Co-operative Union at Science City in Ahmedabad, Shah emphasized the government's commitment to strengthening the cooperative infrastructure in the country by revitalizing PACS. He also outlined the government's ambitious goal of establishing a PACS in every Panchayat across the country by 2029. (NSD)-7

**BADI BATA**:

The Department of Education has decided to conduct the Acharya Jayashankar Badi Bata enrollment campaign across government schools in the state from June 6 to 19, aimed at increasing student admissions. The department has instructed that all school repairs must be completed by May 31. On June 6, large-scale grama sabhas (village meetings) should be organized with active participation from local public representatives and parents. School Education Director Narasimha Reddy has also directed that on June 7, teachers should conduct door-to-door visits to identify and encourage enrolment of out-of-school children. As schools are set to reopen for the new academic year on June 12, he emphasized that schools should be decorated and a festive atmosphere should be created to welcome parents and villagers.(DESK)---10

**MUSEUM**:

On the occasion of International Museum Day today, special programs have been organized at various historical sites and museums across the country. Free entry has been provided today to visitors at 52 museums that house some of the nation's most valuable archaeological and artistic treasures. In Hyderabad, free entry has also been granted to visitors at the Charminar and Golconda Fort.(DESK)—5--46

**FIRE-NEW**:
Telangana State Government has announced an ex-gratia of five lakh rupees each to the kin of the deceased in the Gulzar House fire accident that claimed 17 lives. Deputy Chief Minister Bhatti Vikramarka has announced this after visiting the Mortuary at Osmania General Hospital where the bodies were kept. 17 persons including eight children and six women died when fire broke out at ground plus two stories building at Gulzar House area near Historic Charminar in Hyderabad this morning. Speaking to the media at the hospital, the Dy. Chief Minister assured all assistance to the families of the deceased.

***(BYTE-BHATTI)***

Director General of Police Dr Jitender said initial reports indicate there might be a Short Circuit which led to breaking of fire and 8 people lost lives due to smoke. Remaining succumbed to injuries while being treated. Union Coal Mines Minister G Kishan Reddy visited the incident site and assured all assistance to the affected families. Chief Minister Revanth Reddy directed the officials to take all measures to provide assistance to the affected people. It may be known, that Prime Minister Narendra Modi expressed deep anguish by the loss of lives due to a fire tragedy in Hyderabad. In a social media message, he conveyed condolences to those who have lost their loved ones. He also announced an ex-gratia of 2 lakh rupees each to the next kin of each deceased. The injured will be given 50 thousand rupees each. **(MSL)**

**FIRE-GOVERNOR:**
State Governor Jishnu Dev Varma, has expressed profound grief over the tragic fire accident that occurred at Gulzar House in Hyderabad. The Governor conveyed his condolences to the families of those who lost their lives in the incident and wished a speedy recovery to the injured. The Governor directed the authorities to extend all possible medical assistance to the injured. **(MSL)**

**CROPS**:
Yadadri Bhuvanagiri District Agriculture Officer Gopal stated that plans have been prepared for cultivating kharif (monsoon) crops across 4.50 lakh acres in the district. He mentioned that fertilizers and seeds required by farmers have been made available in advance. As part of the "Scientists at the Farmer's Doorstep" program, agriculture department officials and scientists are visiting villages to meet with farmers and raise awareness about scientific farming methods.(PTC/YDBG)-6

**ONE NATION-ONE ELECTION**:
Union Agriculture and Farmers Welfare Minister Shivaraj Singh Chowhan and Union Coal Mines Minister emphasised the need for creating awareness among people about the need for One Nation-One Election. Speakers at the conference held in Hyderabad today, stressed the need to have election reforms for better conditions to the future generation. Speakers have asked the intellectuals from different fields to sensitize people on the need for One Nation-One Election. Speaking at the programme virtually, Chowhan said one nation-one election is must for development and political stability. He opined that constitutional amendment is to be made for the same and intellectuals from different sectors should act upon it. Union Minister and BJP State President Kishan Reddy called upon intellectuals to create awareness among people about One Nation-One Election. He said development is being delayed due to elections at some or other place in the country as political leadership, officials and every system is engaged with elections.

***(Sound Byte- Kishhan Reddy)***

BJP General Secretary Sunil Bansal, public representatives and eminent in different sectors attended. (MSL)



**CHILD MARRIAGE**:

In Hanumakonda district, Warangal Commissionerate Police prevented a child marriage. Upon receiving information that a minor girl was being married at a function hall in Shayampet area under the Subedari Police Station limits, police from the Anti-Human Trafficking Unit and Childline officials reached the location under the instructions of Warangal Police Commissioner Sunpreet Singh and stopped the child marriage. The parents of both minors were presented before the Child Welfare Committee (CWC), and counselling was provided to them. Authorities warned that strict action would be taken against anyone who attempts to conduct marriages involving minors. (PTC/WGL)---9

**HEADLINES:**

1. Telangana Government has announced an ex-gratia of five lakh rupees each to the kin of the deceased in the Gulzar House fire accident in Hyderabad that claimed 17 lives.
2. Union ministers Shivaraj Singh Chowhan and G. KISHAN Reddy emphasised the need for creating awareness among people about the need for One Nation-One Election.
3. Chief Minister Revanth Reddy will launch the Indira Solar Water Development Scheme tomorrow in Nagarkurnool district,aimed at transforming the podu lands of tribal farmers into fertile agricultural lands.
4. The Department of Education has decided to conduct the Acharya Jayashankar Badi Bata enrollment campaign across government schools in the state from June 6 to 19, aimed at increasing student admissions.

**ORDER**

FIRE NEW(**SOUND BYTE**)-FIRE GOVERNOR-ONE NATION ONE ELECTION (**SOUND BYTE**)-SCHEME JUPALLI (**SOUND BYTE**)

--BREAK----

BADI BATA-CHILD MARRIAGE-AMIT SHAH-MUSEUM-CROPS-WEATHER—- OTHER ITEMS IF ANY…